జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 21-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 224 పేజీలు: 4 వెల : రూ.7

## అంబరాన్ని తాకేలా..
# రథసప్తమి వేడుకలు

* తొలిసారి హెలికాప్టర్ టూరిజం
* మూడు రోజులు పాటు ఉత్సవాలు
* జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్
* వేడుకల నిర్వహణపై జిల్లా అధికారుల సమీక్ష

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** అరసవిల్లి రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా, జిల్లా పర్యాటకానికి ఊపిరి పోసేలా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఫిబ్రవరి 2 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న వేడుకలలో భాగంగా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కూడా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలి రోజు 80 ఫీట్ రోడ్డు వద్ద ఉదయం 7 గంటలకు సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, అనంతరం మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని చెప్పారు. డచ్ బిల్డింగ్ వద్ద హెలికాప్టర్ టూరిజం ఏర్పాటు చేసామని, 80 అడుగుల రోడ్డు వద్ద వివిధ రకాల స్టాల్స్, అక్కడే ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. అలాగే ఏడు రోడ్ల నుండి అరసవెల్లి ఆలయం వరకు ఘనంగా శోభ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. 80 అడుగుల రోడ్డు వద్ద సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, రాత్రి 9.30 గంటలకు అక్కడే అద్భుతమైన లేజర్ షో, రాత్రి 10 గంటలకు డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో ఉంటాయని అన్నారు. మూడు రోజుల పాటు అరసవెల్లి ఆలయంలో సూర్య యాగం ఉంటుందని, ఆలయం వద్ద వివిధ దేవాలయాల మోడళ్లు ప్రదర్శించనున్నట్టు చెప్పారు. ఆయా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ సిహెచ్ వివేకానంద, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డి ఎస్ డి ఓ శ్రీధర్, పర్యాటకశాఖ అధికారి ఎన్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



## బంగారం కోసమే..
# మర్డర్

* సీసీ కెమెరాల ఆధారాల సేకరణ
* పోలీసుల అదుపులో అనుమానితుడు
* విచారణ చేస్తున్న రెండో పట్టణ పోలీసులు





**శ్రీకాకుళం క్రైం, జనవరి 20 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని న్యూ కాలనీ లోని ఓ ఇంట్లో జరిగిన హత్య కలకలం సృష్టించింది. బంగారం కోసమే ఆమెను హత్య చేసివుంటాడని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలిసింది. అనుమానితుడు శరత్‌కుమార్‌ను రెండో పట్టణ పోలీసులు పట్టుకుని విచారణ చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. పొందూరు మండలం మొదలవలస గ్రామానికి చెంది వివాహిత కళావతితో శ్రీకాకుళం నగరానికి చెందిన శరత్‌కుమార్‌కు కొన్నేళ్ల కిందటే పరిచయం ఏర్పడింది. వారి మధ్య వివాహేతర సంబంధం ఉందని, దీంతో తరచూ ఆమె అతడి ఇంటికి వెళ్తున్నట్టు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం శరత్ ఉంటున్న ఇంటికి వెళ్లిన ఆమె హత్యకు గురైందని పలువురు భావిస్తున్నారు. సీసీ కెమెరాల్లో ఆధారాలను సోమవారం పోలీసులు సేకరించారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో పాటు డీఎస్పీ సీహెచ్ వివేకానంద, టూటౌన్ సీఐ ఈశ్వరరావు ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కాగా, శరత్ కుమార్ ఈ హత్య జరిగిన తర్వాత తన స్నేహితుడిని కొంతసేపు ఉన్నాడని తెలిసింది. ఈ క్రమంలోనే ఆదివారం అర్ధరాత్రి శరత్ స్నేహితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్టు సమాచారం. కేవలం బంగారం కోసమే ఆమెను శరత్ ఈహత్య చేసివుంటాడని పోలీసులు భావిస్తున్నారు.



### తిరుపతిరావుపై దాడి

పాతపట్నం: స్థానిక దువ్వారి వీధికి చెందిన పెద్దింటి తిరుపతిరావుపై గుర్తుతెలియని వ్యక్తి సోమవారం వేకువ జామున కత్తితో దాడికి పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తిరుపతిరావు, భార్య, కుమారుడితో కలిసి ఇంట్లో ఉంటున్నారు. సోమవారం గ్రామంలోని నీలకంఠేశ్వరుని ఆలయానికి వెళ్లేందుకు కుటుంబ సభ్యులు వేకువజామున స్నానాలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈలోగా ఇంటి పైనుంచి ఓ వ్యక్తి ఇంటిలో చొరబడి నిద్రలో ఉన్న తిరుపతిరావును చాకుతో మెడ వద్ద కోసే ప్రయత్నం చేయగా తిరుపతిరావు అడ్డుకున్నాడు. ఈ పెనుగులాటలో తిరుపతిరావు మెడ, రెండు చేతులకు గాయాలయ్యాయి. తిరుపతిరావు కేకలు వేయడంతో దాడి చేసిన వ్యక్తి పరారయ్యాడు. తిరుపతిరావు పాతపట్నం సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలుపగా సీఐ వి.రామారావు ఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.లావణ్య తెలిపారు. రాజకీయకక్షలతోనే ఈ దాడి చేసి ఉంటారని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.





# రబీకి సాగునీరు

* మంత్రి అచ్చెన్నాయుడు చొరవతోనే
* హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతాంగం

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** రబీ సీజన్లో ఆరు తడి పంటలకు నీరు అందించే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇస్తోంది. సంక్రాంతి వేళ తనను కలిసిన రైతులు చేసిన విన్నపానికి మంత్రి అచ్చెన్నాయుడు వెనువెంటనే సానుకూలంగా స్పందించారు. సమస్య పరిష్కారార్థం చొరవ చూపారు. వంశధార ఇంజినీరింగు అధికారులతోనూ కలెక్టర్ తోనూ ఫోన్‌లో మాట్లాడి సాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. వంశధారలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి నిల్వలను సద్వినియోగం చేసుకునేలా రైతాంగం చర్యలు చేపట్టాలని, సాగు అవసరాలను నీటి లభ్యతకు అనుగుణంగా తీర్చుకోవాలని సూచిస్తూ దిశా నిర్దేశం చేశారు. తాజాగా జిల్లా వ్యాప్తంగా ఏడు వేల ఎకరాలకు పైగా పంట పొలాలలకు నీరందుతోంది. ఇందుకు మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న చర్యలే కారణంగా నిలిచాయని రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తోంది. రబీలో సాగవుతున్న వరి, వేరుశనగ, రాగులు, పెసర, మినప, నువ్వు, మొక్కజొన్న పంటలకు మేలు జరిగిందని వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా మొక్కజొన్న సాగు ఈ సీజన్‌లో ఉంది. ఇదే సాగు లాభసాటిగా ఉండడంతో రైతులంతా ఎక్కువగా మొక్కజొన్నపై మొగ్గు చూపారు. సమయానికి నీరు రావడంతో వీరంతా సంతోషంలో మునిగి తేలుతున్నారు.

# నేడు జాబ్ మేళా

**శ్రీకాకుళం టౌన్, జనవరి20 (వార్త):** నగరంలోని బలగ రోడ్డులో ప్రభుత్వ డీఎల్‌టీసీ/ఐటీఐ వద్ద అర్హులైన అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10 గంట లకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రకటించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొ రేషన్, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎస్ఈ ఈడీఏపీ), (డీఆర్‌డీఏ) సంయుక్తంగా ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాలిగాం, సొండిపూడిల్లో పశు వైద్య శిబిరాలు



**మందస, జనవరి 20(వార్త):** మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి ఆధ్వర్యంలో సొండిపూడి, బాలిగాం సచివాలయాల పరిధిలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. టీకాలు వేయడం, దూడలకు అంతర పరాన్న జీవులు మందులు తాగించారు. పాడి రైతులకు పశు పోషణలో మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో భావన దుర్యోధన, గుసిరి వెంకటరావు, కొండపల్లి నారాయణ, నాగేశ్వరరావు, శివకేశవరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పెండింగ్‌లో ఉంచరాదు

-ఖచ్చితమైన సమాచారం అందజేయాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్

-91 వినతుల స్వీకరణ



**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** అర్జీలు పెండింగ్ లో ఉంచరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అర్జీలపై సత్వర పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కార్యాలయంలో ఒక అర్జీల మోనిటరింగ్ అధికారిని, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఏర్పాటు చేసుకొని వచ్చే అర్జీలపై పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలు పై మోనిటరింగ్ అధికారి రోజు వారి సమీక్షిస్తుండాలని పేర్కొన్నారు. వారం లేదా రెండు వారాలకు ఒకసారి జిల్లా అధికారి అర్జీలు పై సమీక్ష చేసుకుంటే అర్జీలు పరిస్థితి తెలుస్తుందన్నారు. మండల స్థాయిలో ఉన్న అధికారులు కూడా వారి కార్యాలయాల్లో జిల్లా స్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకుంటే అర్జీలు పరిష్కారానికి ఆలస్యం లేకుండా త్వరితగతిన డిస్పోజ్ చేయవచ్చని వెల్లడించారు. అర్జీదారునికి ఖచ్చితమైన సమాచారం అందజేయాలన్నారు. 91 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, ఎపి టౌన్షిప్, ఎపి హౌసింగ్, ఎపి ఈపీడిసియల్, పశుసంవర్ధక శాఖ, స్కిన్ డెవలప్ మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభావంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్కూల్ ఎడ్యుకేషన్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజ ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభా విద్యార్థులకు అభినందన

**మందస, జనవరి 20(వార్త):** సంక్రాతి సెలవుల్లో వివిధ గ్రామాల్లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీరిని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యస్ గణేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురం పంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన క్విజ్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి షీల్డ్, రూ.3333లు, వివేకానంద జయంతి సందర్భంగా అల్లిమెరకలో జరిగిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో ద్వితీయ స్థానంలో నిలిచి షీల్డ్, రూ.4116లు, ఎకువూరు గ్రామంలో భోగి రోజు జరిగిన 10వ తరగతి విద్యార్థుల వ్యక్తిగత ప్రతిభ పరీక్షల్లో పాఠశాలకి చెందిన పైల కీర్తన ద్వితీయ స్థానం సాధించింది. సంక్రాతి సెలవు అనంతరం పాఠశాల ఈ రోజు పునఃప్రారంభం కావడంతో ఆయా విద్యార్థుల్ని పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్ కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** 62 ఏళ్ల పదవీ విరమణ వర్తించేలా జీవో ఇవ్వాలని, 2019 పీఆర్సీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల (ఏపీసీఎస్) ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ప్రధాన గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే వచ్చేనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదినారాయణ మూర్తి, జి.రంగనాథ్, లోలుగు మోహనరావు, బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 'ధనుష్'ను ఆదుకున్న దాతలు

-విజయవంతమైన గుండె శస్త్ర చికిత్స

-క్షేమంగా మందసకు చేరిక



**మందస, జనవరి 20(వార్త):** ఆ పేద విద్యార్థిని దాతల ఆశీస్సులే రక్షించాయి. చేతనైన సాయం చేసి గుండెకు రంధ్రం పడిన ఆ బాలుడిని కాపాడుకున్నారు. మానవత్వం చూపి, పేద కుటుంబానికి చేయూత అందించి, తామున్నామంటూ ఆదుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మందస పట్టణంలోని పొందరవీధికి చెందిన పొందర ప్రభాకర్పాత్రో, జానకి పాత్రో పేద దంపతులు. కాయకష్టం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు 12ఏళ్ల ధనుష్ మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్నాడు. అనారోగ్యరీత్యా వైద్య పరీక్షలు చేయిస్తే గుండెకు రంధ్రం వెలుగుచూసింది. హార్ట్ ఆపరేషన్ కావడంతో పేద దంపతులు తల్లడిల్లిపోయారు. సమస్యను తెలుసుకున్న సోషల్ వర్కర్ ఇప్పిలి కేశవరావు(చిట్టి) ముందుగా రూ.10వేలు సాయం అందించారు. ధనుష్ సమస్యను 'పేద కుటుంబం.. పెద్ద కష్టం' అనే శీర్షికన జాతీయవార్త వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో దాతలు స్పందించారు. కలిగినంత ఇచ్చారు. ధనుష్ ఆపరేషన్ను పుట్టపర్తిలోని సత్యసాయి ఆసుపత్రిలో ఉచితంగానే చేసినప్పటికీ, మందులు, ఇతర ఖర్చులకు మరో రూ.లక్ష అవసరం కాగా, దాతలు మంచి మనసుతో అందించారు. ఆపరేషన్ అనంతరం కోలుకున్న ధనుష్ మందస చేరుకున్నాడు. ఆనందంగా నవ్వుతూ అందరితో తిరుగుతున్నాడు. కాగా, తమ కుమారుడ్ని కాపాడిన దాతలకు ప్రభాకర్ పాత్రో, జానకిపాత్రో కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు




**మందస, జనవరి 20(వార్త):** విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, మాదక ద్రవ్యాలకు బానిసకావద్దని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ కోరారు. మందస పట్టణంలోని సూర్యోదయ స్కూల్లో సోమవారం జరిగిన సంకల్పం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఉత్తమ భవిష్యత్కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారి జీవితం నాశనం అవుతుందని చెప్పారు. అంతేకాకుండా నేర ప్రవృత్తి దరిచేరుతుందన్నారు. అనంతరం నేరస్థులుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలు అడియాశలు చేయవద్దని కోరారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపవద్దన్నారు. చట్టాలు మారాయని, వాటిని అనుసరించి పోలీసులు కేసులు నమోదు చేస్తారన్నారు. రహదారి నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కె.ఢిల్లేశ్వరరావు, సూర్యోదయ స్కూల్ డైరక్టర్ మోణింగి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ పి.లోకేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మారావు, మంజు, కాళీచరణ్, తులసీదాసు, రాజారావు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ దృష్టికి జిల్లేడుపేట సమస్య

**హిరమండలం, జనవరి 20 (వార్త):** హిరమండలం మండలంలోని జిల్లేడుపేట గ్రామస్తులు గత కొన్నేళ్లుగా పడుతున్న సమస్యలను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవాని అన్నారు.సోమవారం జిల్లేడుపేట గ్రామాన్ని జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. బ్రిడ్జి లేకపోవడంతో ఒక పడవకు తాడు కట్టి నిత్యం రాకపోకలు సాగిస్తున్నామని ఆమెకు గ్రామస్తులు వివరించారు. వర్షం పడిందంటే మహేంద్రతనయ నది ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని రాకపోకలు సాగిస్తామని ఆమె వద్ద మొరపెట్టుకున్నారు ..... అలాగే బ్రిడ్జి లేకపోవడంతో చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లలేక గ్రామంలో నివసించలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు సర్కస్ ఫీట్లు చేస్తూ విద్యాభ్యాసం చేస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని భవాని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బూర్ల సాయి వికాస్,మామిడి రామక్రిష్ణ ,రావాడ బాలకృష్ణ, కొల్ల రవీంద్ర, కె.రామ శంకర్రావు, యోగి,వినోద్,తేజ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గ్రామాలకు మౌలిక వసతులు కల్పించండి

-కోటారింగ్ గ్రామానికి రహదారి కల్పించండి

-గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన

న్యూ డెమోక్రసీ నేత వంకల మాధవరావు

**పలాస, జనవరి 20 (వార్త):** పలాస మండలం కొట్టారింగి తాళభద్ర ఆదివాసి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల. మాధవరావు ,భారత్ కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా కన్వీనర్ జుత్తు .వీరాస్వామి స్థానిక ఆదివాసి లతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

పలాస మండలం తర్లాకోట పంచాయతీ కొట్టారింగ్ తాళపద్ర, గట్టూరు, బాపనూరు, బాలాజీ ఊరు, పుత్రియ తదితర ఆదివాసి గ్రామాలు రహదారి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఏడు ఆదివాసి గ్రామాలు వర్షం పడితే నరకయాత్ర అనుభవిస్తున్నారని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. గర్భిణీ స్త్రీలకు ఈ రోజుకి ఆసుపత్రికి తరలించాలంటే అంబులెన్స్ రావట్లేదని డోలీతో మంచాన్ని కట్టుకున్న తరలించాల్సి వస్తుందని అనాగరికంగా అమానవీయంగా ఉంటుందని ఆయన కలత చెందారు. యుద్ధ ప్రతిపాదికన పలాస నుండి గొప్పిలి రోడ్ ను కలుపుతూ కొటారింగ్ వరకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకులు 80 ఏళ్ల స్వాతంత్రం అని చెప్పబడుతున్నప్పటికీ ఆదివాసి గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించలేదని పాఠశాల సౌకర్యం కొరారి గ్రామానికి లేదు. త్రాగడానికి మంచినీటి సౌకర్యం లేదు. అంగన్వాడి సెంటర్ లేదు. ఒక గ్రామానికి అవసరమైన ఇన్ఫో స్ట్రక్చర్ లేకుండా పోయాయి. ఆదివాసీలకు సమాజంలో వారి జీవించే హక్కును గుర్తించాలని ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులు కొంత బాధ్యతయుతంగా ఆలోచించి ఆదివాసి గ్రామాలకు రహదారి సౌకర్యం ,విద్యా, వైద్యం మౌలిక సౌకర్యాలు అన్ని కల్పించాలని , త్రాగునీటి సమస్య ఇప్పటకీ తీవ్రంగా కొఠారింగి, గట్టూరు గ్రామానికి ఉంటున్నాయని తక్షణమే నీటి కొరత నివారించాలని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.


ఆయన వెంట సవర.భవన్, కుమార్, ఇజ్రాయిల్, పాపారావు, సుబ్బారావు, శాంతి, లక్కీ తదితరులు ఉన్నారు



# ప్రజారోగ్యానికి పరిసరాల పరిశుభ్రత ప్రధానం



**పలాస, జనవరి 20 (వార్త):** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని పలాస కమిషనర్ ఎన్.రామారావు అన్నారు. సోమవారం ఆయన ఐటీఐ కాలేజీ రోడ్డు వద్ద పూడికలను తీయించారు. పద్మనాపురం వద్ద ఉన్న చెరువును బ్యూటిఫికేషన్‌కు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దోబీఘాట్ వద్ద పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంగిలీగాము వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. జేసీబీతో పనులు చేయించారు. కాశీబుగ్గ ఇన్‌చార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌శంకర్ పాత్రో, వి.వెంకటేష్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 14 వినతులు

**పలాస, జనవరి 20 (వార్త):** ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదుని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. సోమవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం లో త్రాగునీరు, టిడ్కో ఇండ్లకు సంబందించి పలు దరఖాస్తులు వచ్చాయి. బర్త్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై మొత్తం 14 దరఖాస్తులు వచ్చేయని అన్నారు అందులో బర్త్ సర్టిఫికెట్లు కొరకు 8, టిడ్కో ఇండ్ల కొరకు 2, పెన్షన్ లు కొరకు 3, మంచినీటి సరఫరా కొరకు 1 దరఖాస్తు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

# పశు వైద్య శిబిరాలు వినియోగించుకోండి



**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** పకడ్బందీగా పశు సంవర్ధక శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు, పశు వైద్య ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ డైరెక్టర్ రాజగోపాలరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి 31 వరకు పదిరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యకారణాలవల్ల ఉన్న పశువులకు వైద్యం ఉచితంగా అందిస్తామని చెప్పారు. పశువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. మూగ జీవులైన పశువులకు మెరుగైన వైద్యం అవసరం అని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలో గ్రామాల్లో వ్యాధి నివారణ టీకాలు పడని పశువులకు జబ్బవాపు.. గొంతు వాపు .. ముద్ద చర్మవ్యాధి ..గాలికుంటి వ్యాధి టీకాలు అన్ని పశు వైద్య కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. పాడి రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# లక్ష్మీపురంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, జనవరి 20(వార్త):** సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ప్రత్యేక ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు ఆరోగ్యం, గర్భ కోస వ్యాధి చికిత్సలు కార్యక్రమంలో భాగంగా 42 పశువులకు చూడు పరీక్షలు, 55 లేక దూడలకు నత్తల నివారణ మందులు, 18 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు అందించామని సంతబొమ్మాళి పశు వైద్యాధి కారి కె అప్పలసూరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో టెక్కలి డివిజన్‌పశు సంవర్ధక శాఖ సహాయక సంచాలకులు వి.విజయరాజు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ సత్యప్రకాష్, టెక్కలి అసిస్టెంట్ డైరెక్టర్ జి రఘునాథ్ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డి అప్పన్న, కర్రి విష్ణు మూర్తి, సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మి అప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు అల్లు రమేష్, కోటబొమ్మాళి మండలం పశు వైద్యాధికారి లక్కినేని కిరణ్‌కుమార్, పారా వెటర్నరీ సిబ్బంది, పశు సహాయకులు, అటెండర్స్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# సీపీఎం నేత వీజీకే మూర్తి మృతి బాధాకరం

**కొత్తూరు, జనవరి 20(వార్త) :** సీపీఎం సీనియర్ నేత వీజీకే మూర్తి మృతి బాధాకరమని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ అన్నారు. సోమవారం కొత్తూరులో మూర్తి సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్తి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, సింహాచలం, కృష్ణ, తులసీ రావు తదితరులు పాల్గొన్నారు.









దోమాం నుంచి కుంచాల కురమయ్య పేట రోడ్డు, కింతలి నుంచి సింహద్వారం జంక్షన్ రహదారి, బొడ్డేపల్లి నుంచి దూసి రైల్వే స్టేషన్ రోడ్డు

# కూటమి హయాంలో అభివృద్ధి శూన్యం

- అధ్వాన స్థితిలో రోడ్లు..అడుగడుగునా గుంతలు
- రాళ్లు తేలి వాహనదారుల ఇక్కట్లు
- పల్లెల అభివృద్ధికి గ్రహణం
- ఈ రోడ్లకు మోక్షమెప్పుడో
- కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల



**పొందూరు, జనవరి 20 (వార్త):** కూటమి పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, అందుకు గ్రామాలలో అధ్వానంగా ఉన్న రోడ్లు నిదర్శనమని కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు) ఆరోపించారు. జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న గ్రామాల్లో రోడ్లు ఎక్కడిక్కడే గుంతలమయంగా దర్శనం ఇస్తున్నాయని, రాళ్ళు తేలి గుంతలమయం కావడంతో నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పొందూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న దోమాం నుంచి కుంచాల కురమయ్యపేట రహదారి ఎక్కడిక్కడే గుంతలతో అత్యంత దారుణంగా ఉందన్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే కింతలి నుంచి శ్రీకాకుళం సింహద్వారం చేరుకునే రహదారి పరిస్థితి పై ఆయన ధ్వజమెత్తారు. బొడ్డేపల్లి ప్రధాన కూడలి నుంచి దూసి రైల్వే స్టేషన్ కు చేరుకునే తార్ రోడ్డు కాస్త మట్టి రోడ్లు గా దర్శనమిస్తున్నాయన్నారు. రాపాక జంక్షన్ నుంచి కొంచాడ మీదుగా పొందూరు రైల్వేస్టేషన్‌కి వెళ్లే రహదారి అంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. గతంలో గ్రామాల్లోని రోడ్లు బాగోలేదని ప్రచారాలు చేసిన తెలుగుదేశం నాయకులు నేడు అధికారం చేపట్టాక ఏమి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని ఆయన ప్రశ్నించారు. పల్లెల ప్రగతికి రహదారులే ప్రధాన భూమికలు అని భావించిన వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్ల కనెక్టివిటీని పెంచుతూ ప్రతీ ఒక్క గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. కనీస మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడం ఈ ప్రభుత్వం నిర్లక్ష్య దోరణికి నిదర్శనమని తెలిపారు. ఎక్కడ చూసినా అవినీతి , దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి ఊసే లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరిట చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు గుర్తు చేసుకుని నేడు బాధపడుతున్నారని తెలిపారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల అతి తక్కువ వ్యవధిలోనే పూర్తి స్థాయి అసంతృప్తి నెలకొందని, ఇచ్చిన హామీల పై దృష్టి పెట్టాలని హితవు పలికారు.


# సమస్య పరిష్కారమయ్యేవరకు పనులు ఆపండి

**మెళియాపుట్టి, జనవరి 20 (వార్త):** ఆఫ్షోర్ రిజర్వాయర్ కాలువకు ఆనుకొని తమ అర్చనాపురం గ్రామం ఉందని అప్పట్లో భూసేకరణ చేసే సమయంలో మా యొక్క నివాసగృహాలన్నీ కాలువ ఆవరణలో ఉన్నాయని తెలియజేస్తూనే నేటికిని ఎటువంటి పరిహారము చెల్లించకుండా మరల ప్రస్తుతం పనులు చేపడుతున్నారని మాకు నష్ట పరిహారం చెల్లించి న్యాయం జరిగేంత వరకు పనులు నిలుపుదల చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ పాపారావుకు సోమవారం నాడు ఆదివాసి గిరిజన చైతన్య వేదిక వారి ద్వారా గ్రామస్తులు చొక్కరావు, కూర్మారావు వినతిపత్రం అందించారు. మెలియాపుట్టి మండలం, జోడూరు పంచాయతీ పరిధిలో గల అర్చనాపురం గ్రామానికి చెందిన ఆదివాసీలం యావన్మంది ముక్తకంఠంతో తెలియజేసేది మా గ్రామానికి ఆనుకొని రేగులపాడుకు వెళ్లే ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రధాన కాలువ పోతుందని, 2009లో ఆఫ్ షోర్ రిజర్వాయర్ అధికారులు భూసేకరణ చేయగా గ్రామంలో సుమారు 45 ఇండ్లు ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఉన్నట్లు నిర్ధారించారు. అయితే దీంట్లో ఒక ఇంటికి నష్ట పరిహారం చెల్లించి మిగతాగా ఉన్న 44 నివాస గృహాలకు నష్టపరిహారం చెల్లించబడలేదని తెలియజేస్తునే గత ప్రభుత్వ కాలంలో కాలువకు ఆనుకుని ఉన్న తమ ఇండ్లను ఖాళీ చేయాలని కొత్త ఇంటి నిర్మాణాలు చేపట్టరాదని, అధికారులు హెచ్చరిక జారీ చేసేరని, ఈ విషయంపై మా బాధితులకు పరిహారం ఇప్పించి, న్యాయం జరిపించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందిని, రెవెన్యూ పరంగా భూములకు ప్రభుత్వం వారు ఏ ఆర్థిక సంఘం ప్రకారం భూవిలువలను మా చుట్టుపక్కల గ్రామాలైన (చీపురుపల్లి, దాసపురం) వారికి చెల్లింపులు చేశారో తమకు తెలియదని, మా గ్రామంలో భూములకు సంబంధించి చెల్లింపులు వ్యవహారంలో కొందరికి ఒకే విస్తీర్ణం గల వ్యక్తులకు నష్టపరిహారం చెల్లింపులు వేరువేరుగా ఉన్నాయని, భూమి విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ తక్కువ విస్తీర్ణం ఉన్నవారికి ఎక్కువ పరిహారం, ఎక్కువ విస్తీర్ణం ఉన్న వారికి తక్కువ పరిహారం చెల్లింపులు ఎక్కువ చోటు చేసుకున్నాయన్నారు. అలాగే డి పట్టా భూములకు, సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న భూములకు పూర్తిగా నష్టపరిహారం చెల్లింపు లేదని తెలియజేస్తూనే, మా ఈ సమస్య గడిచిన కొన్ని సంవత్సరాల కాలంగా ఇలా సాగుతుందని అయితే ప్రస్తుతం మా ఈ సమస్య పరిష్కారం కాకుండా మరల అక్కడ యంత్రాలు పెట్టి



పనులు చేపడుతున్నారని తహసిల్దార్ పాపారావుకు వారు విన్నవిస్తూనే, సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఎటువంటి పనులు జరగకుండా చర్యలు చేపట్టి తమకు న్యాయం జరిపించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించారు. విజ్ఞాపన పత్రం అందించిన వారిలో గిరి ఆదివాసి గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు సవర చొక్కారావు, జెన్ని కూర్మారావు, సవర ధర్మాబరావు, జెన్నీ రాజు, సవర సూరయ్య, సవర ఆనంద్ రావు, సవర రామారావు తదితరులు ఉన్నారు.

# మడ్డువలసలో పిట్ట తామరను తొలగించండి



**వంగర, జనవరి 20 (వార్త):** మడ్డువలస ప్రాజెక్టులో ఇటు మత్స్యకారులకు, అటు కాల్వల ద్వారా సాగునీటి సరఫరాకు తీవ్రమైన ఆటంకం కలిగిస్తున్న పిట్ట తామరను సంబంధిత అధికారులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని వందలాది మంది మత్స్యకారులు కోరుతున్నారు. మడ్డువలస డ్యాంలో సగం వరకూ నీరు కనిపించనంతగా పిట్టతామర ఆవరించి ఉంది. కొత్తగా డ్యాంలో కి నీరు చేరుతున్నప్పుడు నీటితో పాటుగా ఎక్కడో ఉన్నటు వంటి పిట్టతామర చేరుతూ వస్తుంది. ఈ పిట్ట తామర వల్ల ప్రస్తుతం మడ్డువలస ప్రాజెక్టు లో ఈ పిట్ట తామర వల్ల ప్రధాన రెగ్యులేటర్ లోని మొత్తం 11 ప్రధాన గేట్లు కూడా కనిపించనంతగా చుట్టుముట్టింది.

అంతేకాకుండా కుడి ప్రధాన కాల్వ ద్వారా సాగు నీరు సరఫరా చేయనున్న గేటు అంతా పూర్తిగా చుట్టుముట్టి నీరు సరఫరాకు ఆటంకం కలిగించే విధంగా కప్పి వేసింది. అదేవిధంగా డ్యాం లో నిల్వ ఉన్నటువంటి నీరంతా కనిపించనంతగా తయారైంది.దీంతో ముఖ్యంగా మత్స్య కారులను ఈ పిట్ట తామర తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. కొట్టిశ ఫిషర్‌మెన్ సొసైటీ సభ్యులు వేటలకు ప్రతి దినమూ వందలాది మంది మత్స్యకారులు డ్యాంలో వేటకు వెళ్లేందుకు చిన్న పడవులు ద్వారా డ్యాంలోపలకు వెళ్తే తప్ప చేపలువలలు వేసేందుకు అవకాశం లేదు. ప్రతీ మత్స్యకారుడు లోపలకు వెళ్లేందుకు పడవ తప్పని సరిగా ఉపయోగిస్తే తప్ప వేట కొనసాగించలేరు. అంతేకాకుండా పడవ లోపలచేపలు వేయటం కోసం ప్రాజెక్టులోపల నీటిలో చేపల బోటు అటూ, ఇటూ (ఓడ)ప్రయాణం కోసం వెళ్ళలేని పరిస్థితి వల్ల మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల గతంలో డ్యాంలో చేపలువేటకు వెళ్లిన మత్స్యకారుని వెళ్లిన మత్స్యకారుని బోటు ప్రాజెక్టు మధ్యలో రాత్రంతా పిట్టతామర మధ్య ఉండటం, మత్స్య కారుని కుటుంబ సభ్యులు అంతమంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం ఇలాంటి ఇబ్బందులు వస్తాయేమోనని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం గత కొన్ని నెలలుగా మడ్డువలస డ్యాంలో ఉంటున్న ఈ పిట్ట తామర వల్ల ఇలాంటి ఇబ్బందులు ఉన్నందున సంబంధిత అధికారులు ఈ డ్యాంలో ఉన్న పిట్ట తామరను తొలగించేటట్లు చర్యలు చేపట్టాలని ఇటు మత్స్యకారులు, అటు రైతులు కోరుతున్నారు. మరి ఎప్పటికీ అధికారులు చర్యలు చేపట్టి ఈ పిట్ట తామరను తొలగించడానికి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# రేపు మెగా రక్తదాన శిబిరం



**వజ్రపుకొత్తూరు, జనవరి 20 (వార్త):** పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఈనెల 22న మెగా రక్తదాన శిబిరం నిర్వహించినున్నట్లు రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు అన్నారు. ఈమెగా రక్తదాన శిబిరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, పలాస నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో హాజరెవ్వాలని ఆయన కోరారు. వెయ్యి యూనిట్లు వరకు రక్త దానం సేకరించునున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**-ప్రజా ఫిర్యాదుల స్వీకరణ,**

**పరిష్కార వేదికకు 58 వినతులు**



**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం (పిజిఆర్ఎస్)లో స్వీకరించే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, చట్ట ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో 58 మంది నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదిదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వృద్ధులు, వికలాంగ అర్జీదారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు.

# గ్రంథాలయాల అభివృద్ధే.. ఎర్రన్న విద్యాసంకల్పం లక్ష్యం

**గార, జనవరి 20 (వార్త):** పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో ఎర్రన్న విద్యాసంకల్పం పేరున వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో సహా బీరువాను సోమవారం గార శాఖా గ్రంథాలయానికి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను పొందుపరిచి ఎర్రన్న విద్యాసంకల్పం బీరువాను గార గ్రంథాలయానికి అందజేశామని, ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది ప్రయోజకులు అవ్వాలని ఆకాంక్షించారు. దివంగత నేత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయ సాధనలో ఎర్రన్న విద్యాసంకల్పం కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను సమకూర్చిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మెండ దాసునాయుడు, గార మండల తెలుగుదేశం నాయకులు, గ్రంథాలయం అధి కారులు, స్థానిక ప్రజలు, మండల అధికారులు, నిరు ద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను శత శాతం వసూలు చేయాలి

**-మొండి బకాయిదారుల**

**నీటి కొళాయిను తొలగించండి**

**-కమిషనర్ రామారావు**




**పలాస, జనవరి 20 (వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలోని ఆస్తి పన్ను వసూళ్లను శత శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట పట్టణాల్లో ఆస్తి పన్ను వసూళ్లు పూర్తి స్థాయిలో జరగాలని అన్నారు. మొండి బకాయిలు ఏమైనా ఉంటే వారి ఇళ్లకు తాగునీటి కుళై కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు .. పన్ను వసూలులో మెప్మా సిబ్బంది సహకారం తీసుకొని, శత శాతం పూర్తి చేయాలని, సదరు ఆస్థి పన్ను వసూలులో సిబ్బంది ఎవరైనా అలసత్వం వహించినా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ ఆస్తి పన్ను చెల్లింపులో ప్రజలు సహకరించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఆస్తి పన్ను చెల్లింపులో ప్రజలు ఎవరైనా సహకరించక పోయినట్లైతే అలాంటి మొండి బకాయిదారుల ఇంటి కుళాయి కనెక్షన్స్, డోర్ టు డోర్ చెత్త కలెక్షన్, విద్యుత్ కనెక్షన్ల తొలగింపు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1955 ప్రకారం జరుగుతుందని, తాత్కాలిక ఆక్రమణ పన్నులు, డిస్ప్లే డివైస్ పన్నులు, ఎంటర్టైన్మెంట్ పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించాలని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మరిపేట పాఠశాల అభివృద్ధికి చర్యలు

**-తాగునీరు, ప్రహరీ,**
**సౌచాలయం నిర్మాణానికి కృషి**
**-విద్యార్థుల రక్షణ, పరిసరాల పరిశుభ్రత**
**ప్రథమ ప్రాధాన్యత**
**-ఎమ్మెల్యే గొండు శంకర్**

**గార, జనవరి 20 (వార్త):** కుమ్మరిపేట ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గార కుమ్మరిపేట ప్రాథమిక పాఠశాల ను శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి కొరకు తక్షణం చేయవలసిన పనులను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక తెదేపా నాయకులు తో చర్చించారు. పాఠశాలకు ప్రధానంగా త్రాగునీటి సదుపాయం కల్పించుట కొరకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో ఏర్పాటు చేసేందుకుకృషి చేస్తామని, నాగరాజు విద్యార్థుల రక్షణ కొరకు ప్రహరీ గోడను నిర్మించవలసిన అవసరం ఉన్నదని, మరుగుదొడ్లు (సౌచాలయం) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తక్షణం ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు, మరింత తొందరగా పనులను చేపట్టేందుకు సామాజిక బాధ్యత కింద కూడా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక తెదేపా నాయకులు, గార ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.





## న్యాయ వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** న్యాయ వివాదాలను త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఒక ప్రభావవంతమైన మార్గమని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం అనే అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులు, 40 గంటల శిక్షణ కార్యక్రమం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రారంభమైంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అధ్యక్షతన, జిల్లా వ్యాప్తంగా వివిధ బార్ అసోసియేషన్ల నుంచి ఎంపిక చేసిన పలువురు న్యాయవాదులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ శిక్షణలో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను ఎలా పరిష్కరించాలి, దాని ప్రయోజనాలు, సవాళ్లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి శిక్షణలు తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. న్యాయవాదులు ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడం నేర్చుకోవాలని సూచించారు. సుప్రీం కోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ (ఎంసీపీసీ) సభ్యులు అనూజా సక్సేనా, వీణా రల్ఫి మాస్టర్ శిక్షకులుగా వ్యవహరిస్తారు. ఈ నెల 24 వరకు కొనసాగే ఈ శిక్షణ తర్వాత న్యాయవాదులు మధ్యవర్తిత్వ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతారని జిల్లా జడ్జి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి



**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సీతంపేట ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. సోమవారం ఆయన శ్రీకాకులంలోని ఐఐటీ సూపర్ 60 కళాశాలను పరిశీలించారు. ఈ సంధర్బంగా ఏపీవో మాట్లాడుతూ విధ్యార్థులు బాగా చదువుకోవాలని, అనుకొన్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. చదువు మాత్రమే మీ జీవితాలను మార్చగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురలీబాబు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే ప్రారంభం

**శ్రీకాకుళం, జనవరి 20 (వార్త):** లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్(ఎల్సిడిసి-



2025)ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బాలమురళీకృష్ణ సోమవారం జండా ఊపి ప్రారంభించారు. ఫిబ్రవరి 2వరకు 14 రోజులపాటు జరుగునున్న ఈ సర్వేలో సిహెచ్వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి,ప్రతి కుటుంబసభ్యుడిని పరీక్షించాలన్నారు. అనుమానిత కేసులను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పంపించాలని సూచించారు. అదనపు డీఎంహెచ్ఓ డా.శ్రీకాంత్, డెప్యూటీ డీఎంహెచ్ఓ మేరీ కేథరిన్, డీపీఎంఓ వాన సురేష్ కుమార్, డా.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన లోతుగెడ్డ



**కొత్తూరు, జనవరి 20(వార్త):** కొత్తూరు మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుల కుటుంబాలను వైస్ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకులు లోతుగడ్డ తులసివరప్రసాద్నాయుడు సోమవారం పరామర్శించారు. ఓంద్రుజోల గ్రామానికి చెందిన పడాల నాగభూషణం కాలు ఫ్యాక్చర్ అయిన విషయం తెలుసుకుని పరామర్శించారు. నేరడి గ్రామానికి చెందిన పడ్డాన లోకేష్ తండ్రి రామారావు ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పడాల వెంకటకృష్ణ, బామిడి రాజు, లోతుగెడ్డ రాంబాబు, జంక శంకర్, రేగాన తిరుపతి రావు, బాస్కరరావు, గేదల బాస్కరరావు, బోర చంద్ర య్య, పడాల సత్యారావు, పడాల తిరుపతిరావు, పడాల డిల్లేశ్వరరావు, సింహాచ లం ఉన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546